BHARATH SAMACHAR DIGITAL

24, జనవరి 2026, శనివారం భారత్ సమాచార్

బనవాసి బసిరెడ్డిని పరామర్శించిన బుట్టా రేణుక



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డిని శనివారం కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక పరామర్శించారు. ఇటీవల చోటుచేసుకున్న విషాద ఘటన నేపథ్యంలో బసిరెడ్డి కుటుంబ సభ్యులను ఆమె ఆదరించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ.. బనవాసి బసిరెడ్డి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతులకు నివాళులర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పార్టీ తరపున అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

© 2026 Bharath Samachar